చిన్నకథ

శ్రీమతి

కోకా ఇందిరాదేవి

ప్రేమనుండి బంటికి మళ్ళానే ఇంట్లో మనుషులుతూన్నే కొత్త వ్యక్తిని చూసి "ఎవరా" అనే తీవ్రగ్రత్తలో పడ్డారు కృష్ణమూర్తి. తన గదిలోకి కప్పు బూట్లు ఎప్పుడూ "ఇమ్మా" అని పిలిచాడు.

"ఏం కృష్ణా, స్నానం చేస్తావా?" అంది కంఠం లోపలికి వచ్చా.

"ఊ" అని వెనక్కి "ఎవరమ్మా ఆ అమ్మాయి?" అన్నాడు కృష్ణ.

"ఎక్కడా రింటికి ఏదైనా పని చూసుకుంటూ వచ్చిందట. వాళ్ళకు అక్కరలేదు. మనకేమైనా కావాలేమోనని అడిగి కబురుచేసింది. ఎల్లాగా నాకు సహాయానికి ఎవరినైనా పెట్టుకోవా అనుకుంటున్నాను గదా. ఈ పిల్ల ఏదో చదువుకుంటట కూడాదు. సరే ఇంటి విషయాలు, అవీ చూస్తుంది వుండమన్నాను. ప్రొద్దుటనుండి పనిలోకి వచ్చింది. ఇప్పుడో తన కెవరూ లేనట. మనింట్లోనే వుండి పుణ్యం కట్టుకుంటాను." అని తన చెప్పవలసిం కంతా ఒక్క గుక్కలో చెప్పి తరవరా వెళ్ళిపోయింది జానకమ్మ.

కృష్ణమూర్తి స్నానంచేసి పైజామా, బనీయన్లతో డైనింగు టేబులవద్దకు వచ్చారు. అప్పటికే లలిత, గోపీ అందరూ భోజనానికి పుక్రమించారు.

తనూ కూర్చున్నాడు. రాధ చాలా జాగ్రత్తగా కిడ్నీస్తూంది. ఆమె చేసే పనిలో తడబడటం, కొత్తదనం ఏమీ కనిపించలేదు. ఆలవాటుపడిన మనిషిలాగా చాలా సుపాయసంగా చేసుకు పోతూంది.

"రాధా! నా కది వెయ్యి. ఇది వెయ్యి" అని అడిగిందే పదిసార్లు అడుగుతూ ఒద్దంటూ ఏమీ తీస్తూంది లలిత. గోపీ మాట్లాడక తింటున్నాడు. ఆఖరున తను అన్నం పెడుపుతుంటే అందరికీ పుల్లే పెరుగు వెయ్యబోయింది రాధ.

"చేసుకోను" అని వారు వేయించుకుని తిని లేచాడు.

ఉదయం లేచి బాత్‌రూమ్‌లోకి వెళ్ళి ముఖం కడుక్కుని తిరిగి వస్తూంటే రాధ తన గదిలో కాఫీ గ్లాసు పెడుతూంది. పరిశీలనగా ఆమెవైపు చూశాడు కృష్ణమూర్తి. అంతవరకు ఆ మె మనసరీగా చూడలేదు తను. చామనచాయ. సన్నగా పొడవుగా వుంది. కనులు, ముక్కు తీరు ఆకర్షణీయంగా వుంది. అప్పుడే స్నానం చేసినట్టుంది. ఆమె కట్టుకున్న చీర నేతదైనా ఎంతో పొందిగ్గా వుంది. సన్నగా బొట్టు పెట్టుకుని, జుట్టు తారు ముడి చేసుకుంది. చాలా పొడుగుగా వేసిందేమో, జుట్టు మొహంమీద పడుతూంది. తన్ను చూసి ఆమె తెదరడంగానీ, కంగారుపడడంగానీ ఏమీ లేకుండేలేదు. సామాన్యంగానడుస్తూ వెళ్ళిపోయింది.

ఇంటి వ్యవహారాలన్నీ రాధే చూస్తుండేది. వంటమనిషికీ, పనివాళ్ళకూ పని వుంచాయించడం, ఏ వేళకు ఎవరికి ఏది కావాలో అన్నీ క్రమంగా సమకూర్చడం చేసేది. కృష్ణ ఆఫీసువేళకు కావలసినవి అమర్చేది. అతడు క్యాంపు కెళ్ళవలసివస్తే స్వయంగా పెట్టె సర్దిపోర్టాల్ కుట్టి ఇచ్చేది. తనకు ఏ వస్త్రువులు అవసరమో, ఏ బట్టలు కావలసి వస్తాయో కూడా కృష్ణమూర్తికి తెలిసేది కాదు. అన్నీ రాధే చూసేది. రాధ వచ్చిన దగ్గరనుండి జానకమ్మ బొత్తిగా ఇతర విషయాలు పట్టించుకునేది కాదు. ఎప్పుడూ పూజలు పునస్కారాలతో గడిపేది. అమితమైన ఆచారం. తనకు తుడ్డిగా, ఆచారంగా చేయడానికి ఒక్కరాదను తప్ప ఇతర్లను నమ్మేది కాదు. పిల్లలు, పిల్లలు నా కావాలని అడిగితే "వెళ్ళి రాధను అడగండి" అనేది ఆమె.

రాధ తన ఎమోషన్లను తెలివితేటలు, ఓపిక సహనం ఆ ఇంట్లో అందరికీ ప్రేమపాత్రురాలయింది. ఆ ఇంటికి ఆయే బంధువులు, ఎవరికి ఎంత అన్నాలో రాధ చూడవలసి వచ్చింది. నీ రు వారాలు కూడా రాధ ఆ పనిలో వుండేవి. రాధ ఎప్పుడైనా ఇంత పొద్దు బుచ్చేంది అని లెక్కచెప్పేస్తే "పోనీ ఆమ్మాయి ఆ గోడన నా కెందుకు. ఆందులో రాసిపెట్టు, కావలిస్తే వాడే చూసుకుంటాడు" అనేది జానకమ్మ కొడుకు ముద్దే శించి. ఆమె బర్త పోయినప్పుడేనుండి పెద్ద కొడుకైన కృష్ణమూర్తి ఇంటి యజమాని అయినాడు.

ఇంతటి బాధ్యత వెత్తిన మేనకోడలు మంచి భార మనిపించింది రాధకు. డబ్బుతో కూడిన విషయం. ఆమె కెందుకో భయంగా వుండేది. పోనీ నాళ్ళు ఎప్పటి కప్పుడు ఎంత పొద్దు గా పిం ది అడిగి తెలుసుకొంటే తన బరువు కొంత తీరిపోను. ఈవేళయితే కృష్ణమూర్తికి మెలుగా పనుకుని అతని గదిలోకి వెళ్ళింది. అతడు డ్రెస్ చేసుకుంటున్నాడు.

"బాబూ!" అని పిలిచింది.

"ఏం?" అన్నట్టు తలెత్తి చూశా డతను.

"లెక్క తెచ్చాను చూడరూ?" అంది పుస్తకం టేబిల్‌మీద పెడుతూ.

"అబ్బ! ఎన్నిసార్లు చెప్పాను రాధా? నేను చూడక్కర్ల లేదని. నాకు బోలెడు పనుంది. కావాలంటే నీవే చూసుకుంటూ కూర్చో."

"అలా అయితే...." ఏదో చెప్పబోయింది రాధ. ఆలోచిస్తూ లోనే అందుకని అన్నాడు:

"ఎలాగో కానీ....నాకు రెమ్యునిస్ కావలసింది. ఒక కప్పు కాఫీ ఇవ్వు ముందు."

ఇక నిర్బంధించలేక వెనుతిరిగింది రాధ. ఈ విధంగా రోజులు గడిచేకొద్దీ ఆ కుటుంబానికి అతి సన్నిహితురాలయింది రాధ. ఆమెను వారు ఒక పనిపిల్లగా కాక తమలో ఒకరిగా ఎంచుకునేవారు.

మధ్యాహ్నం కృష్ణమూర్తి భోంచేసి పరండాలో కూర్చుని, రేడియో ట్యూన్‌చేసి, అలవాటు ప్రకారం ఉత్తరాలకోసం ఎదురు చూస్తున్నాడు. సమయానికి పోస్టుమేన్ ఒక ఉత్తరం అందించి వెళ్ళాడు. కవరుమీద చిరునామా చూసి అది ఎవరిదో అతనికి వెంటనే అర్థమయింది.

"రాధా" అని పిలిచాడు సోఫాలోనగా.

"ఏం కావాలన్నయ్యా? రాధ భోంచేస్తూంది" అని సమాధానం ఇచ్చింది లలిత బడికి వెళ్ళడానికి భుజాన సంచీ తగిలించుకుంటూ.

"ఇటేలే" అని ఆలోచనకు వుపక్రమించాడు కృష్ణమూర్తి. రాధకు ఉత్తరం వచ్చింది. ఆమెకు తరుచూ ఉత్తరాలు వస్తుంటాయి. ఎవరు వ్రాశారో మొద్దు. ఆడిగితే నవ్వుపూరుకుంటుంది. తను చాలాసార్లు "రాధా! నీకు తల్లిదండ్రులు వున్నారా?" అంటే ఎందుకో ఆమె ముఖం వివర్ణమై పోయేది. బాధగా—కంగారుగా అక్కడినుండి కదిలిపోయేది. అందుకే ఆమెను అబ్బాయి పెట్టడం ఇష్టంలేక ఆ ప్రసక్తి ఇక తెచ్చేవాడు కాదు తను. అయితే, ఈ ఉత్తరాలు ఎవరు వ్రాస్తున్నారు? నీటీ అంతర్యం ఏమిటి? ఇందులో ఏదైనా రహస్యం ముస్సదా? రాధతో ఎక్కువ అప్యాయంగా మసిలే తనతో ఎందుకు చెప్పకుండా దాస్తుంది. రాధకు జాబులు రాసే వ్యక్తి ఎవరై వుంటారు? రాధను, రాధ ముగ్ధత్వాన్ని తెలిసిన ఎవరైనా ఆమెను త్వరగా మరువ లేరు. రాధకు చాలా అప్పుడైన వ్యక్తి అయితేతప్ప రాధ అంతలా ఆ ఉత్తరాలకోసం కాంక్షించదు. రాధ తత్వం ఈ మూడేళ్ళనుండి బాగా అర్థం చేసుకున్నాడు తను. తనకు అక్కర లేని ఎవరి విషయం? ఏ విషయంలోనైనా రాధ జోక్యం కలిగించుకోదు. అసలు ఆమె ఎప్పుడూ ఎక్కువ ఆలోచించదు. ఏదైనా సాధ్యమైనంత త్వరగా మరచిపోతుంది. తను ఎంత చనువునిచ్చినా ఆమె చలించదు. ధైర్యం లేకనో, లేక హృదయంలో ఎవరినైనా కాంక్షిస్తూ వుందో.

అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎరల్ వారెన్ దంపతులు పండిట్ నెహ్రూకు, ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరా గాంధీకి చేసిన విందులో భారత ప్రధానికి స్వాగతం

★ దాసి ★

నిజంగా రాధ పనిపిల్లలా కనిపించదు. ఆమెలో ఆ రూపురేఖలే లేవు. బాగా చదువుతుంది. తీరిక వేళల్లో తన శ్రీ బరీలోనుండి పుస్తకాలు తీసుకు చదువుకుంటుంది. అప్పుడప్పుడు తను ఆఫీసు కాగితాలు కైప్ చేసుకుంటే రాధ డిక్టేట్ చేస్తుంటుంది. ఇంత చదువుకుని తెలివితేటలు గల రాధ తమ ఇంట్లో కేవలం పని మనిషిగా చేరడం హాస్యాస్పదంగా తోస్తుంది ఎవరికైనా. రాధను చూసినవాళ్ళు ఎవరూ అలా అనుకోరు. ఇంకెందుకు? తానే నమ్మలేకుండావున్నాడు. ఆమెలో వున్న వాక్చాతుర్యం, సమయస్ఫూర్తి, ఇతరులలో అరుదుగా కనిపిస్తాయి. రాధ తీరును చూస్తే మంచి కుటుంబంలో పుట్టి పెరిగిన లక్షణాలు ద్యోతకమవుతాయి. పరిస్థితులో ఇక్కడికి వచ్చిందో రాధ. కృష్ణమూర్తి హృదయంలో వివిధ సందేహాలు లుద్భవిస్తున్నాయి.

పావుగంట తర్వాత లోపలినుండి బయటకు వచ్చిన రాధ అంది.

"పిలిచారా బాబు?"

అవునన్నట్టు తల వూపి చేతిలోని ఉత్తరాన్ని ఆమెకు అందించాడు. రాధముఖం ప్రసన్నమైంది. చిన్న మందహాసంతో ఆ లేఖను తీసుకుని వెళ్ళిపోయింది. రాధను అడిగి ఎలాగైనా ఆమె గత జీవితాన్ని, వ్రస్తుత పరిస్థితులను తెలుసుకోవాలని నిర్ణయించుకున్నాడు కానీ ఆఫీసు కైమయినందున లేచి వెళ్ళిపోయాడు అప్పటికి.

సాయంత్రం కృష్ణమూర్తి వచ్చేవేళకు రాధా, లలిత ఇరువురూ తమ ఇంటి గార్డన్‌లో వున్నారు. లలిత పువ్వులు కోసి తెచ్చి పోస్తూంటే సిమెంటు బెంచిమీద కూర్చుని మాల కడుతూంది రాధ. రాధ వచ్చినప్పటినుండి ప్రత్యేకమైన శ్రద్ధతో పూల తోటను పెంచింది. నిత్యం కొంతకాలం పూల మొక్కల్లో గడపటం ఆమెకు బాగా అలవాటయింది. తను స్వయంగా వాటికి పాదులుపెట్టి నీళ్ళు కడుతుంది. లలిత కూడా ఈ పనిలో ఆమెకు సాయం చేస్తూంటుంది. శ్రమకుతగినట్టు రోజూ పుల్లెలు, జాజులు, చామంతులు, గులాబీలు ఎన్నో రకాల పూలు పుష్పిస్తున్నాయి.

కృష్ణమూర్తి వెనుకనుండి రాధా శుభాన్న స్థలానికి వచ్చాడు. లలిత ఏదో చెబుతూంటే రాధ ఏమో అని నవ్వుతూంది. తన్ను ఎవరూ గమనించ లేదు. బెంచీ వెనగ్గా వెళ్ళి ముంజేతులు బెంచీమీద ఆనించి నుంచుని అన్నాడు.

"ఈవేళ నాకు కాఫీ ఇవ్వదలుచుకోలేదా రాధా!" వులిక్కిపడి లేచింది రాధ.

"ఆరె! వచ్చి చాలా సేపైనట్టుంది. డ్రస్ కూడా మార్చారు. ఎవరూ కాఫీ ఇవ్వనేలేదా?"

"ఎవరికీ అలవాటులేదుగామరి." కూర్చుంటూ అన్నాడు.

"నిముషంలోతెస్తాను. నిమ్ముచూడనేలేదు." అని పరుగున లోనికి వెళ్ళింది రాధ. ప్రక్కింటి కాంత రావడంతో ఆడుకోను వెళ్ళిపోయింది లలిత.

అత నాలోచించాడు. తన సంశయాన్ని ఈవేళ నివారించుకోవాలి.

అయిదు నిముషాల్లో కాఫీ కప్పుతో ప్రత్యక్షమైంది రాధ.

"బాబుగారు ఏమిటో దీర్ఘంగా ఆలోచిస్తున్నారేం? కాఫీ తాగేసి ఆలోచించుకోండి. నా పని చూసుకుంటాను" అని నడుము చుట్టూ పైట బిగించి, సంపంగి చెట్టు వద్దకు పోయి, నేలకు వంగి వున్న కొమ్మలను పైకి పెడుతున్నది రాధ.

కాఫీ చప్పరిస్తూ అర్థోన్మీలిత నేత్రాలతో కృష్ణమూర్తి. చెట్ల ఆకుల సందుల్లోనుండి నీ రెండ పాడులు పాడలుగా రాధమీద పడి, మెరుస్తున్నది. లేచి రాధ దగ్గరకు వెళ్ళి నవ్వుతూ అన్నాడు:

"సాయం చేయమంటూనా రాధా?"

తన పని చేసుకుంటూనే ఆమె అంది.

"వద్దు లెండి. ఆ మాత్రం దయ నిలిపితే చాలు. చివరి వాక్యం అర్థం కాలే దతనికి.

"ఏమిటి రాధా! నీ ఉద్దేశ్యం" కనుబొమలు చిట్లించి అన్నాడు.

అర్థరహితంగా అన్న తన మాటలు అతనికి బాధ కలిగించాయని చివుక్కు మనిపించిందిరాధకు.

"మరాశారా? ప్రతి మాటకు తప్పు పడుతారు మీరు. అంటే ఇప్పటి కేమీ అందరికీ ఎంతో కృతజ్ఞురాలినై వున్నాను." అంది. అతని వైపు చూస్తూ.

"సరేగానీ రాధా!".....సంశయించాడతను. రాధ వింటూంది.

"మరి నీ నిర్ణయం చెప్పవ్?"

"రాధ నవ్వింది" నా విషయం మీకు కావాలి. నేను చెప్పాలి. ఆ ఉత్తరాల సంగతి కూడా కదూ? చాలా అనుమానం మనుషులు మీరు. అయినా మీకెందుకుచెప్పాలి, నా పుట్టు పూర్వోత్తరాలు?

అదిరి పడ్డాడు కృష్ణమూర్తి. "అవును. తన కెందుకు చెప్పాలి. ఆవేదన ఇలా నిలదీసి అడిగే అధికారం తనకేముంది? తమలో ఒక మనిషి గా మెలిగే రాధ నుండి విశ్వాసం సంపాదించే హక్కు తనకున్నదా? ఇలాంటి రాధ మీద అనుమానపడ్డాం. అలాంటి రాధ మీద అనుమానపడ్డాం." వూహించలేదు తమ్ము.

అతని మొహంలో మార్పు కలిగి, గంభీరత వహించడం గుర్తించి ఫక్కున నవ్వ సాగింది రాధ.

"కోసం వచ్చిందా?"

మాటలకోసం వెదుక్కుంటున్నాడు కృష్ణమూర్తి.

"ఉండండి బాబూ! ఇప్పుడే వస్తాను."

మరుక్షణంలో వచ్చి తన చేతిలోని ఉత్తరాల కట్ట అతనిముందుంచింది. సంశయించా డతను.

"పరవాలేదు చదవండి." అంటూ ఒక కవరు లోని లేఖతీసి అతని చేతి కిచ్చింది రాధ.

సంపంగి చెట్టుక్రింద కూర్చుని చదవడం ఆరంభించాడు.

చిరంజీవి రాధకు,

నీవద్దనుండి నాకు చాలా జాబులు అందాయి. సాధ్యమైనంతవరకు వాటికి సమాధానం ఇస్తూనే వున్నాను. నీవు ఇలు విడచి వచ్చేశాక అక్కడి సంగతులు తెలుప మన్నావు. రాస్తున్నాను. చదువు. నాన్న ఎప్పటిలాగే వున్నాడు. అతనిలో ఏ మార్పు రాలేదు. అమ్మ మనకు దూరమైనప్పటి మనకు ఆ ఇల్లు కూడా దూరమైపోయింది. నాన్న అప్పుడప్పుడు జాబు రాస్తూంటాడు. త్రుమని పోస్టులోల్లో చేర్చిం చాడట. అదే పోయి నవినిపించిందినాకు. ఎందుకంటే? ఆ వాతావరణంలో వాడికి కదువబ్బదు. నే నీ సంగతి నాన్న నా కేమీ తెలుపలేదు. అసలు నీవు ఇల్లు విడిచిపోయినట్టు ఆయ నెక్కడా మాటాడ లేదు. బహుశా నాకు తెలియడం ఆయనకు ఇష్టం వుండదు. నేను నీ పక్షం వహిస్తానని ఆయనకు బాగా తెలుసు. అయినా చూడు నాన్న! నీవు చాలా తొందర పడ్డావు. ఆ పెళ్ళి నీ కిష్టం లేనప్పుడు నాన్నను మంచి మాటలతో ఒప్పించాలి. ఆయన ఒకసారిన్నా నిన్నే మనిషి కాదనుకో. పోనీ, నాకైనా తెలిపి నీవు ఇల్లు వదలవలసింది. ఇక్కడ నా వద్దకు వచ్చినా నీ కేదైనా ఉద్యోగం ప్రయత్నించి వుండుదును. పోనీలే అమ్మా! నీ వున్న ఇంటివాళ్ళు ఎంతో ప్రేమగా, ఆదరాభిమానాలతో చూస్తున్నా రన్నావు. అదే చాలు. వారియందు భక్తిశ్రద్ధలు కలిగివుండు. నీవు మంచి మర్యాదలు తెలిసినదానవు. పెండ్లి కావలసిన ఆడ పిల్లవు. ఆదర్శ మహిళ వనిపించుకోవాలి నీవు. ఇంటివారికి నీ విషయం తెలుపనా అని అడిగావు. అది చదువు సంస్కారంగల నీవే నిర్ణయించుకోవాలి. ఏది సబబని తోస్తే అలా చెయ్యి. ఇంకా నీకు బుద్ధులు చెప్పవలసినవాడిని కాదు.

నా చదువు పూర్తి అయేందుకు ఇంకా కొద్ది కాలం వుంది. ఆ తర్వాత నీ ఇష్టప్రకారం నిన్నొక ఇంటిదాన్ని చేసే బాధ్యత నామీద వేసుకుంటాను. నీవు ఎక్కడున్నదీ నాన్నకు తెలుపవద్దన్నావు. తెలిస్తే, నాన్న నా చదువుకు కూడా ఆటంకం కలిగిస్తా డన్నావు. నేనూ అదే ఆలోచించాను. ఈ ఒక్క సంవత్సరం మనం ఎలాగో గడిపేయాలి. నా ఆరోగ్యం బాగానే వుంది. నీ క్షేమం తరుచూ వ్రాయి. నీకు ప్రేమతో ఆశీస్సులు.

ఇట్లు, నీ అన్న,
మధు.

ఆ ఉత్తరా లన్నిటిలోను చెల్లెలిమీద ప్రేమ, సోదరభావి ప్రదర్శింపబడి వున్నాయి. ఆమె జీవితాన్ని సుఖపూరితం చేయడానికి ఎన్నో విధాల ప్రయత్నిస్తానని సూచింపబడివుంది.

కృష్ణమూర్తి ఆపాంతమూ వదిని తలెత్తాడు. అనుకున్నంతగా చలించలేదు. రాధను అకారణంగా అపార్థం చేసుకున్నందుకు సిగ్గుపడ్డాడు. తన భావాలను ఎలా వ్యక్తపరచాలో అనే అయోమయంలో పడ్డాడు.

రాధ లేచి నుంచుని అంది:

"అప్పుడే సంధ్య పడింది. అమ్మకు పూజవేళయింది. ఈ మాలలు తీసుకువెళ్ళాలి" అని వెళ్ళింది.

మంచంమీద పడుకున్న కృష్ణమూర్తి లేచి కిటికీ రెక్కలు తెరిచాడు. వెన్నెల వెలిగిపోతూంది. మంచు కురుస్తున్నది. చెట్లలో పువ్వులు నవ్వుతున్నాయి. నైట్ క్వీన్ పాదమండి నీటి గాలులు గుప్పు మంటున్నాయి. ముందుకు వంగి, పూచలకు తల ఆన్చి ఆకాశంలో పరుగెత్తే చంద్రుణ్ణి చూశాడు. అతని మనసులో ఏదో పూలూ మెరిసింది. మెదాలమీద చిరునవ్వు కురిసి కళ్ళు తళుకు మన్నాయి. గదిలో పాద ధ్వని వినిపించింది. కృష్ణమూర్తి తిరిగిచూశాడు. రాధ పాలగ్లాసుపట్టుకు వచ్చి అందించింది. ఆమె రెండుచేతులకూ నిండుగ ధరించిన ఎర్రటిగాజులు మందుగా శబ్దంచేశాయి. తిరిగి వెళ్ళిపోవడానికి సిద్ధమౌతోంది రాధ.

"రాధా!" మెల్లిగా పిలిచాడు కృష్ణమూర్తి.

"ఏం కావాలి?" అంది అక్కడే నిలబడి. కొంచెం ఆలోచించి అన్నాడు:

"నీతో మాట్లాడాలి"

"నాతోనా?" ఆశ్చర్యం ప్రకటించింది.

"ఊ" అని దీర్ఘం తీశాడు.

"చెప్పు మాట్లాడండి, ఇప్పుడు బాగా వేళ."

"కాదు. ఇప్పుడే మాట్లాడాలి."

రాధ ఎన్నింది. "మా ఇంకాయం తీరందిగా" అనుకుంటూ ఎదిరించి తమ్ము సుఖపడలేదు. ఇప్పు రోజులనుండి తను కన్న కలలు, ఆశయాలు ఈ క్షణంలో మాయమై పోతున్నాయి. అతని తల తిరిగి పోయింది.

ఆ వేళ ఇంట్లో చాలా వింతైన వాతావరణం నెలకొనింది. అందరూ మౌనంగా వున్నారు. రాధ మొహంలో సహజమైన ఉత్సాహం లేదు.

రాత్రి తొమ్మిదింటికి లలిత పాలగ్లాసు పట్టుకు వచ్చింది.

"రాధేదీ?" అప్రయత్నంగానే అడిగాడు కృష్ణమూర్తి.

"తల నొప్పిగా వుందట. పడుకుంది" అని కళ్ళు నులుముకుంటూ వెళ్ళిపోయింది లలిత.

మెట్లదిగి వెళ్ళి తగ్గించిన దీపం వెలుతురులో చూశాడు. పనంతా ఏదేసే అలసి నిద్రిస్తూంది రాధ. కాస్సేపు అలాగే వుండిపోయాడు. శ్రీనివాసు భూతి లేని వ్యాదయంతో ప్రశాంతంగా నిద్రిస్తుంది రాధ. తానూ వెళ్ళి పడుకున్నాడు.

మర్నాడు మధ్యాహ్నం కృష్ణమూర్తి గదిలోకి వచ్చింది రాధ. ఆమె ముఖం వాడింది. ఆచేనంతో పెదవులు వణుకుతున్నాయి. నల్లని నీ లాలనుండి కన్నీరు కారుతూంది.

"బాబూ! సాయంత్రం వెళ్ళిపోతాను" రాధ అంది.

"అమ్మ వెళ్ళిపోమంటా?" అన్నాడు ఆ నిజాలన్నీ తాలనుచూచి బాధగా.

"లేదు,అసలు ఆమె నాతో మాట్లాడలేదు."

"ఎక్కడకు వెళ్ళావు రాధా?"

"అన్నయ్య వద్దకు."

భారంగా నిట్టూర్చాడు.

"బాబూ! ఇంతవరకూ నా వల్ల తప్పు జరిగి వుంటే క్షమించండి" అని కృష్ణమూర్తి పాదాలనంటి నమస్కారంచేసి వెళ్ళిపోయింది రాధ.

రాధ నిష్క్రమణానంతరం ఆ యింటిలో పరిస్థితులు మారినవి. పరిశుభ్రత లోపించింది. అన్నివస్తులూ అస్తవ్యస్తంగా వున్నాయి.

రోజులు గడిచి కొద్ది రాధను మరువలేకుండా కృష్ణమూర్తి బాధపడ్డం గ్రహించింది జానకమ్మ. ఆతనికి వెంటనే వివాహం చేసెయ్యాలి. ఈ విషయం ఎన్నిసార్లు అతడిని అడిగినా మౌనభావంగా వుంటున్నాడు. ఇక ఆలస్యం చేస్తే పుభయత్రా మంచిది కాదు. తాను ఇంటి వ్యవహారాలు చూసుకోలేదు. కొడుకు బాగోగులు గురించి శ్రద్ధ వహించకపోతే, అతడిఆరోగ్యం దెబ్బ తినేట్లుంది. వేళకు ఏ పనీ చేయడు. ఈవేళ ఎలాగైనా అతడిని ఒప్పించాలని నిర్ధారణ చేసుకొని కృష్ణ గదిలోకి వచ్చిన జానకమ్మ అంది.

"చూడు కృష్ణా. నీకు ఓ సంగతి కెప్పుడో నీ వన్నాను. ఒక సంబంధం వచ్చింది నీకు. పిల్ల చక్కనిది. చదువుకుంది. మంచి కుటుంబం పిల్ల. అన్నదమ్ములుడు. ఇందాక వచ్చి మాట్లాడివెళ్ళాడు. ఇక నేను పెద్దదాన్నయ్యాను. ఆ మూడు ముళ్ళూ పడ్డాక ఈ ఇంటిని మీ కప్పగించి నేను ఏ పుణ్యక్షేత్రాల్లోనో కాలం గడుపుతాను. తమరి నా మాట కాదనకు. నా శాంతిని పాడు చెయ్యకు. ఏమంటావు?" ఆతృతగా కృష్ణవైపు చూసింది.

"నీ ఇష్టం" అన్నాడు కృష్ణ శూన్యంలోకి చూస్తూ.

"మరి పిల్లను చూడవూ."

"పద్దు లేఅమ్మా నీవు చెబుతున్నావుగా" అన్నాడు.

అతనిలో జ్వాల రగులుతూంది. "ఈ దాంపత్యంలో తను ఆమెను సంపూర్ణంగానంతోషపెట్టగలదా?"

రోజులు గడిచి ఆ శుభదినం కూడా సమీపించింది. ముహూర్తం వేళలో నన్నాయి మేళం పోయిగా మ్రోగుతూ పెండ్లి శోభను కలిగిస్తున్నది. ఆ ఉత్సవ శాంతుల్లో అందరి మనసులూ ఆనందంగా ఆనందంగా వున్నాయి. వివాహ మంటపంలో నీగ్గుతో తలవంచిన వధువు ప్రక్కన ఆసీనుడయ్యాడు కృష్ణమూర్తి. వధువు దోసిలి నిండుగా బియ్యం వున్నాయి.

కృష్ణమూర్తిలో గత స్మృతులు మెదులుతున్నాయి.

"తనకు నిత్యం సేవలుచేసిన ఆ చేతులు తనకు పరిచయమైనవే. ఎదంచేయి వుంగరవ్రేలిమీద పుట్టుమచ్చ. ఎక్కడున్నా వాటిని తాను గుర్తుపట్టగలదు. ఆలోచించలేకపోతున్నాడు. తీయని అనుభూతి అనుభవ మవుతూంది. అంతవరకు నీవిూ పరిశీలించి కృష్ణమూర్తి వధువును తలెత్తి చూశాడు. పెళ్ళికూతురి వేషంలో వున్న ఆమె తన తలా మెరిసిపోతూంది. ఆమె ముఖాన్ని చూశాడు. తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు. "రాధ" ఆనందడోలికల్లో వూగిపోతున్న అతని స్వరం పైకి వినిపించలేదు.

రాధ చిరునవ్వు నవ్వింది.

దూరంగా ఎవరో యువకుడు తన తల్లికి ఏదో బోధించడం కృష్ణమూర్తి గమనించాడు. ఇక తన జీవితం నిత్యవసంతం అనుకున్నాడు.

బస్సు ప్రమాదంలో ఒక స్త్రీ, ఒక బిడ్డ మరణం

పెన్నహోబిలం బ్రిడ్జి దగ్గర

అనంతపురం, డిసెంబర్ 25—ఆదివారం రాత్రి ఉరవకొండనుంచి వస్తున్న ఒక బస్సు పెన్నహోబిలం బ్రిడ్జివద్ద మలుపుతిరిగిన సందర్భంలో చిన్న గుంతలోపడి బస్సులోవున్న జిల్లాపరిషత్ సబ్‌డివిజనల్ ఇన్‌స్పెక్టర్ భార్య శ్రీమతి ముత్యమమ్మ, ఆమె పిల్ల తక్షణం మరణించారు.

నాలుగు సంవత్సరాల మరో పిల్లకు, ఒక స్త్రీకి స్వల్ప గాయాలు తగిలినవి. వారు అనంతపురం ఆస్పత్రిలో చేర్చబడ్డారు.

సబ్‌డివిజనల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటరెడ్డిగారికి రెండు తగులలేదు కాని ఈ దృశ్యం చూచిన తక్షణం మూర్ఛపోయి చాలాసేపు స్మృతిలేక పడిపోయినారు. కొంత చికిత్సచేసిన తర్వాత స్మృతి వచ్చింది.

సబ్‌డివిజనల్ ఇన్‌స్పెక్టర్ సకుటుంబంగా ఉరవకొండలో సినిమా చూచి బస్సులో తిరిగి వస్తున్నారట.

పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. వరద రాజులుగారు అక్కడికి వెళ్ళి, శవ పంచాయతీ జరిపారు.

డ్రైవరుమీద 304 వ సెక్షన్ క్రింద కేసు రిజిస్టర్ చేశారు.

అది
* మన్నికకలది
* ఆకర్షణీయమైనది
* పోడిమి కలది

Rita Mechanical Works.
LUDHIANA.

భూలహారిణి
కడుపునొప్పులకు
పి. సుబ్బప్పా అండ్ సన్స్
పంగా మహాలక్ష్మి స్వదేశీ వస్తువులు
కొత్తపేట, విజయవాడ
బ్రాంచి: అమృత ఫార్మసీ కార్యాలయం
177, కాటాంచి వీధి, వాయిస్ ఓ ఇండియా, మద్రాసు 1

మీ ఎన్‌క్వయిరీలు, ఆర్డర్లు
కోరబడుతున్నవి.
సైన్ కెమికల్స్
స్టీకింగుచేసిన ఔషధములు
బి. ఎ. అండ్ బి. ఎ. ఎ. మందులు
కెమిస్టుల చిల్లర సరుకులు
డిసిన్‌ఫెక్టెంట్స్: డి. డి. టి., ఇన్‌సెక్టిసైడ్ స్ప్రేస్, పౌడర్లు, మెడికల్ స్పెషాలిటీస్ వగైరాలు
సరసమైన వరలు—లాభకరమైన సరుకులు—సరియైన ప్రమాణములు కలవి—శీఘ్రమైన సరియైను.
శ్రీ వత్స
కెమికల్స్ అండ్ డ్రగ్స్
(ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు — 30.

AMCO BATTERY

AMCOS for ENDURANCE

AMCO BATTERIES (PRIVATE) LTD. BANGALORE-2.

సౌత్ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు
అడిసన్ అండ్ కో (ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు, బెంగళూరు.

పుష్టికరమైన మంచి ఆహారం

కోలె Kolay బిస్కట్లు

బిస్కట్రూమ్ – టీకీ – పెటిట్ బ్యూరో–సైన్–స్ప్రింగ్–టాస్టీ – జింజర్‌నట్–కాలేజి–క్రీమ్ క్రాకర్–సాల్ట్ క్రాకర్ – సాల్టీ – డెల్టా–హాఫ్ హోల్డ్ – జూలీజకల్ – కాయిన్–మార్వెల్ క్రీం–చాకోలెట్ క్రీం–డైజెస్టివ్–బేబీ క్రీం–కేక్ వోలుర్–చంపా, ఇంకా అనేక యితర రకాలు.

నాణ్యతను కోరువారు
ఎల్లప్పుడూ కోరుదురు
కోలె బిస్కత్తులను

కోలె బిస్కట్ కం.,
ప్రైవేట్ లిమిటెడ్,
కలకత్తా-1.

అవి స్వదేశపు శక్తిదాయకం



Coronet

బి.ఒ.ఎ.సి. కొరొనెట్ టూరిస్టు సర్వీస్ విమానంలో
బొంబాయి నుంచి లండన్‌కు
తక్కువ ఆఫ్-సీజన్ టూరిస్టు రేట్లతో రాజావలె ప్రయాణం చేయండి
రు 599 లను మిగుల్చు కొనుడు
ఒక వైపు చార్జి రు. 1,484 లు ★ రాను పోను చార్జి రు. 2,687 లు.

ఈ ఆఫ్-సీజన్ రేట్లు భారత శీతకాలమునుండి 1956 అక్టోబర్ 1 వ. తేదీ నుండి 1957 ఫిబ్రవరి 28 వ. తేదీ వరకు దొరకును. తిరుగు ప్రయాణము టికెట్లు ఆమోదించబడ్డ కాలము (ఒక సంవత్సరము) లో చేయవచ్చును. ఇక్కడ ఆఫ్-సీజన్ టూరిస్టు రేట్లు బరోపాయందలి ఇతర ముఖ్య గమ్యస్థానములకు కూడ లభించును. "మెజెస్టిక్" విమానంలో కొత్తదాయక మైన మొదటి తరగతి సర్వీసెస్ కూడ గలవు.

మా అన్ని సర్వీసెస్ విమానములందున్ను ముందుగా తెలిసిన యధరం తనికరమైన భారతీయ భోజనము వడుకూర్చబడును.

మీ స్థానిక ట్రావెల్ ఏజెంటులోగాని లేక బి. ఒ. ఎ. సి. ఆఫీసు., 35/4, మౌంట్ రోడ్, మద్రాసు